క్లుప్తంగా

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



లక్ష్మణేశ్వరంలో చెక్కును అందజేస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

నరసాపురం రూరల్: ఇటీవల అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకున్న నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం చాగంటి వారి మెరక గ్రామానికి చెందిన కామిశెట్టి కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2 లక్షలు విలువైన చెక్కును చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పంపిణీ చేశారు. స్వయంగా ఆయనే వారి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో వారంతా ఆనందం వ్యక్తం చేశారు. ప్రసాదరాజు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద కుటుంబాలకు ఒక వరంగా ఉందన్నారు.

వేములదీవి వేంకటేశ్వర స్వామి ఆలయంలో కుడారై



కుడారై నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: పవిత్ర ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం మండలంలోని వేములదీవి వేంకటేశ్వరస్వామి, పసలదీవి రామాలయం, పట్టణంలోని ఎంబర్‌మన్నార్ ఆలయాల్లో కుడారై విందు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో స్వామివారి ముందు వెన్న, చెక్కర పొంగలి, పులిహోర పదార్థాలను ఉంచి నైవేద్యంగా పెట్టారు. అనంతరం పాశురం చదివి ఉపన్యాసం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

పౌష్టికాహారం పంపిణీ

పాలకొల్లు సెంట్రల్: ఎంఎంకేఎన్ఎం మున్సిపల్ హైస్కూల్ 1989–90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం హెచ్ఐవీ బాధిత కుటుంబాలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘ సభ్యుడు పోలిశెట్టి శ్రీశ్రీ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన తమ బ్యాచ్‌తో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దానిలో భాగంగా తొలుత 20 మంది బాధిత కుటుంబాలకు తమ వంతు సేవ చేయాలనే సంకల్పంతో పౌష్టికాహారం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో పశ్యావుల రవికుమార్, సుదర్శన్ శేషుబాబు, దిరిశాల వెంకట హరగోపాల్, అన్నం బాబ్జి, అనిశెట్టి సుబ్బరాజు, మామిడి రాంబాబు, వేగిరాతి భాస్కర్, గుణ్ణం రామాంజనేయులు, వంగా కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

పోడూరు: ఓటర్లందరూ ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు కోరారు. మండలంలోని కొమ్ముచిక్కాల, వేడంగి, వేడంగిపాలెం గ్రామాల్లో శుక్రవారం ఈవీఎంల వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ కె.రాంబాబు, సర్పంచ్‌లు, వీఆర్‌ఓలు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

శ్రీవిరించికి ఉత్తమ కవి పురస్కారం

భీమవరం: రాష్ట్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యాన ఏలూరులో నిర్వహిస్తున్న సాహిత్య సంక్రాంతి సంబరాల్లో భీమవరం వెస్ట్‌బెర్రీ స్కూల్ టీచర్ కడిమిళ్ల శ్రీవిరించిని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ కవి పురస్కారంతో సత్కరించారు. అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, శ్రీకళా వేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా శ్రీవిరించి పురస్కారాన్ని అందుకున్నారు. స్కూల్ యాజమాన్యం అభినందించింది.

రాయకుదురులో ధనుర్మాస పూజలు

వీరవాసరం: మండలంలోని రాయకుదురులో వేంచేసి యున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుడారై ఉత్సవం జరిగింది. స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. 108 గిన్నెలతో క్షీరాన్నాన్ని ప్రసాదంగా నివేదించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వైఎస్సార్ సీపీలో గౌడలకు అధిక ప్రాధాన్యత

ఉండి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గౌడ సమాజిక వర్గానికి ఎంతో ప్రాధాన్యత లభిస్తుందని వైఎస్సార్‌సీపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి బుడుగు బాలాజీ ప్రతిక ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు. ఇటీవల విడుదల చేసిన ఇన్‌చార్జ్‌ల జాబితాలో గౌడ సామాజికవర్గానికి 5 సీట్లు కేటాయిస్తూ అధిక ప్రాధాన్యత ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకునేందుకు తీమంతా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

పల్లెల్లో సంబరాలు



నరసాపురం రూరల్: సారవలో భోగిమంటకు నమస్కరిస్తున్న ప్రసాదరాజు



పెనుగొండ: వల్లూరులో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్



పెనుమంట్ర: పెనుమంట్రలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ యూత్



యలమంచిలి: కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు ఇన్‌చార్జి గుడాల గోపి



పాలకొల్లు అర్బన్: పూలపల్లిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మేకా శేషుబాబు

నరసాపురం రూరల్: సంస్కృతీ సంప్రదాయాలు నేటి యువతకు తెలిసేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం సారవ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ కైలా లావణ్యా సతీష్ ఆధ్వర్యాన సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రసాదరాజు హాజరై సంక్రాంతి విశిష్టను వివరించారు. ఈ సందర్భంగా బొమ్మల కొలువు, గొబ్బిళ్లు, గంగిరెద్దులు, హరిదాసు, బుడబుక్కల వేషధారణలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు రంగవల్లులు, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, దొంగా మురళీకృష్ణ, ఎంపీటీసీ లక్ష్మీదుర్గ, ఆత్మ చైర్మన్ కడలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలి

యలమంచిలి: సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. సంక్రాంతి సందర్భంగా శుక్రవారం యలమంచిలిలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ రావూరి వెంకటరమణ, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్‌లు చివటపు నాగేశ్వరరావు, గుర్రాల వెంకట్రావు, పార్టీ జిల్లా కార్యదర్శి పెచ్చెట్టి కృష్ణాజీ, మండల జేసీఎస్ చైర్మన్ ఓదూరి భాస్కరరావు, సర్పంచ్‌ల చాంబర్ మండలాధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, సర్పంచ్‌లు కవురు గోపి, పాలంకి శ్రీనివాసరావు, అనిశెట్టి మల్లిక, నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, అడబాల రామ్మోహనరావు, తోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వల్లూరు హైస్కూల్‌లో..

పెనుగొండ: సంక్రాంతి పండుగలో సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య అన్నారు. శుక్రవారం వల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలోని నైపుణ్యాన్ని వెలికి తీయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాస్, సర్పంచ్ నేలపూడి బేబీ, వల్లూరు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సంస్కృతిని కాపాడుకోవాలి

పాలకొల్లు అర్బన్: సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు అన్నారు. మండలంలోని పూలపల్లి శ్రీ గంటాలమ్మ, దేవుళ్లమ్మ ఆలయం వద్ద నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు శేషుబాబు, శశికళ దంపతులు హాజరై మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ జోగి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దొమ్మేటి శ్రీను, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్రా జయసరిత, నాయకులు గంటా వెంకన్న, పెచ్చెట్టి కోటేశ్వరరావు, మేకా దుర్గారావు, దేశింశెట్టి రాము, దొమ్మేటి లోకేష్, కోళ్ల వెంకట్, కాసా విజయ దుర్గాభవాని, పెచ్చెట్టి లక్ష్మీ విమల తదితరులు పాల్గొన్నారు.

నాగరాజుపేటలో..

పాలకొల్లు రూరల్ పంచాయతీ పరిధిలోని నాగరాజుపేటలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మహిళలకు ముగ్గులు, బాలురకు పరుగుపందెం, బాలికలకు మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. పోటీలను వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు అంబటి శేషగిరి, కార్యదర్శులు కరుమజ్జి మహాలక్ష్మిరావు, రుద్రాక్షల శ్రీరామ్‌ప్రసాద్, కోశాధికారి కవురు అప్పారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు

మండలంలోని తిల్లపూడి యూత్ ఆధ్వర్యాన గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతలకు శుక్రవారం సర్పంచ్ నడపన శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.20 వేలు తిల్లపూడి యూత్, ద్వితీయ బహుమతి రూ.10 వేలు పాలమూరు యూత్, తృతీయ బహుమతి రూ.5 వేలు తోలేరు యూత్ సభ్యులు గెలుచుకున్నారు. గ్రామ పెద్దలు కామిశెట్టి స్వామి అయ్యప్పనాయుడు, ఇంటి శ్రీరాముడు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

పెనుమంట్ర: పెనుమంట్ర రామాలయం యూత్ ఆధ్వర్యాన శుక్రవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగవల్లులను సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం గంగిరెద్దుల ప్రదర్శన, హరిదాసు కీర్తనలు, భోగి మంటలు, ముగ్గులు, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కర్రి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అధునాతన పరిజ్ఞానంతో భారతి సిమెంట్



పెనుగొండలో మేస్త్రికి బీమా బాండ్ అందిస్తున్న భవానీశంకర్

పెనుగొండ: అధునాతన పరిజ్ఞానంతో తయారవుతున్న భారతి సిమెంట్ నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు రావడంతో పాటు, భవన నిర్మాణ కార్మికుల శ్రేయస్సుకు అండగా నిలుస్తోందని కంపెనీ సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎస్.భవానీ శంకర్ తెలిపారు. పెనుగొండలో తేజశ్రీ స్టీల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన జరిగిన అవగాహన సదస్సుకు ఆయన హాజరై మేస్త్రిలకు ఉచిత బీమా బాండ్‌లు అందించారు. శాశ్వత భవన నిర్మాణాలకు సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన సిమెంట్ ఎంపిక చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. కట్టడాలు పూర్తి నాణ్యతతో, దీర్ఘకాలం మన్నేందుకు భారతి సిమెంట్ దోహదపడుతుందన్నారు. సదస్సులో సేల్స్ ఆఫీసర్ పి.రాజా, తేజశ్రీ స్టీల్ కార్పొరేషన్ యజమాని శ్రీనివాస రెడ్డి, భవన నిర్మాణ మేస్త్రిలు పాల్గొన్నారు.

నేడు టిడ్కో లబ్ధిదారులకు ప్లాట్‌లు అప్పగింత

పాలకొల్లు అర్బన్: పట్టణ పేదల కోసం పెంకుళ్లపాడులో నిర్మించిన టిడ్కో గృహాలను శనివారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు అందజేయనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు చందక సత్తిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 700 మంది లబ్ధిదారులకు ప్లాట్‌లను అప్పగించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యాన ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చేతుల మీదుగా ప్లాట్లను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ ఇన్‌చార్జ్‌లు, అనుబంధ విభాగాల నాయకులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి



పాలకొల్లు సెంట్రల్: జీవీఎస్‌వీఆర్ఎం స్కూల్‌లో నివాళులర్పిస్తున్న దృశ్యం



పెనుగొండ: వడలిలో స్వామి వివేకానందకు నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

పాలకొల్లు సెంట్రల్: ధనం కన్నా మానవత్వం, మంచితనం, సత్యంతోనే అనంతమైన శక్తి ఉందని లభిస్తుందని జీవీఎస్‌వీఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాయపూడి భవానీప్రసాద్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో ఇండియన్ ఐకాన్ స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ 1893 సెప్టెంబర్ 11న చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో హిందూ మతం ఔన్నత్యాన్ని చాటి చెప్పి ప్రపంచ మేథావులను స్వామి వివేకానంద ఆశ్చర్యానికి గురి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు గిఫ్ట్స్, కేక్స్, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

యువత వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

పెనుగొండ: యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడుస్తూ, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా యువజన అధికారి దూలం కిషోర్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా భారతీయ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యాన పెనుగొండ విశ్వతేజ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.శ్రీనివాస్ దొర, సెక్రటరీ కరస్పాండెంట్ ఎం.నాగబాబు, ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్, నెహ్రూ యువ కేంద్రం వలంటీర్లు సానబోయిన ఝాన్సీ, ప్రసన్న, జక్కంశెట్టి దుర్గాప్రసాద్, జుత్తిగ అరుణ్ సాయి పాల్గొన్నారు. వడలిలోని స్వామి వివేకానంద సర్కిల్‌లో జయంతి వేడుకలు నిర్వహించారు. వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని వక్తలు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ చింతాకుల గోపాలకృష్ణ, సర్పంచ్ కాసాని విజయలక్ష్మి ఎంపీటీసీలు రెడ్డి గణేశ్వరరావు, చిటికెన గంగాభవానీ బాబీ, ఎస్‌బీఐ మేనేజర్ లీలా పూర్ణిమ, బీజేపీ కన్వీనర్లు కర్రి ప్రసాద రెడ్డి, దొడ్డిపట్ల నాగూర్, ముత్యాల సురేష్ పాల్గొన్నారు.

మేలైన వ్యవసాయ పద్ధతులు పాటించాలి



మాట్లాడుతున్న ఏవో రాజశేఖర్

నరసాపురం రూరల్: రైతులు మేలైన వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చునని వ్యవసాయశాఖాధికారి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం నరసాపురం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కాంథ్రేగుల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే గ్రామ స్థాయిలో నిర్వహించిన సమావేశాల్లో చర్చించిన అంశాలపై మండల స్థాయిలో చర్చించి తీర్మానం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. రైతు భరోసా సిబ్బంది రైతులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తుండాలన్నారు. వరిసాగులో మేలైన పద్ధతులను తెలియజేస్తూ నత్రజని ఎరువుల వాడకాన్ని 57 శాతం మించకుండా చూడాలని, అధిక ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ అనిల్ కుమారి, సభ్యులు బండారు ఇస్సాకు, గుబ్బల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం



కాజ తూర్పు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

యలమంచిలి: రాష్ట్ర ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని కలగజేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కాజ తూర్పు సర్పంచ్ పాలంకి శ్రీనివాసరావు అన్నారు. కాజ తూర్పు గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదలకు కూడా కార్పొరేట్ తరహా వైద్యం ఉచితంగా అందజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు. శిబిరంలో డాక్టర్ వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ కల్యాణ్, డాక్టర్ సతీష్‌లు 426 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు యాతం సత్యనారాయణ, పాలంకి వెంకటేశ్వరరావు, కొప్పినీడి భాస్కరరావు, చించినాడ జయశ్రీను, కొక్కిరిగడ్డ రాజేంద్ర ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహ్మద్ హసీనా, ఐకేపీ సీసీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు



మొగల్తూరు ఎస్సై ఎం.వీరబాబు

మొగల్తూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి పందేలు, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎం.వీరబాబు హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరులో గతంలో నిర్వహించిన కోడి పందేల బరిల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. మొగల్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు చెందిన 200 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దార్ కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. కోడి పందేలు అరికట్టే చర్యల్లో భాగంగా గతంలో కోడి పందేల నిర్వహించిన వారిని హెచ్చరించామన్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ కోడి పందేలు, పేకాటలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జూదాల నిషేధంపై విస్తృత ప్రచారం

పెనుగొండ: సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పెనుగొండ తహసీల్దారు ఎస్.గురుమూర్తి రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పెనుగొండ మండలంలోని గ్రామాల్లో కోడి పందేలు, జూదాల నిషేధంపై విస్తృత ప్రచారం నిర్వహించారు. అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చిరంచారు. బర్రులు నిర్వహించే ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్ఎన్‌వీవీ రమేష్, ఆర్ఐ కిరణ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ విజయ భారతి

ఆకివీడు: వృద్ధులకు సేవ చేయడం పూర్వ జన్మ సుకృతమని, తహసీల్దార్ విజయ భారతి చెప్పారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సర్ ఆర్థర్ కాటన్ వృద్ధుల సంక్షేమ సంఘం, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. లయన్స్ ప్రతినిధి పల్లి అప్పిరెడ్డి 100 మందికి వృద్ధులకు దుప్పట్లు, భోజన ప్యాకెట్లుకు విరాళం అందజేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ వృద్ధులకు చేస్తున్న సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు.

కులగణనకు సిద్ధం కావాలి

ఆకివీడు: కుల గణన చేసేందుకు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది సిద్ధం కావాలని మండల విస్తరణాధికారి సుబ్బారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కుల గణపై అవగాహనా సదుస్సు జరిగింది. సదస్సుకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలు చెప్పే విధంగా వారి కులాన్ని నమోదు చేసుకోవాలని సూచించారు. వలంటీర్ల వద్ద ఉన్న మొబైల్‌లోని ప్రత్యేక యాప్‌లో నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. ఉప కులాలు, వాటి వివరాలు సేకరించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ ద్వారా వారి వివరాలు సేకరించ నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, మండల పరిషత్ పరిపాలనాధికారి శ్రీకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

జిన్నూరు సొసైటీలో మహిళలకు సంక్రాంతి రుణాలు



రుణాన్ని అందజేస్తున్న వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గుడాల గోపి, సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు

పోడూరు: సహకార సంఘం ద్వారా మహిళలకు సంక్రాంతి రుణాలు ఇవ్వడం ఎంతో అభినందనీయమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి అన్నారు. జిన్నూరు సహకార సంఘం మహిళలకు మంజూరు చేసిన రూ.5వేలు రుణాన్ని శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. గోపి మాట్లాడుతూ జిన్నూరు సొసైటీ ద్వారా ప్రతి ఏటా సంక్రాంతి పండుగకు మహిళలకు రుణాలు ఇవ్వడం మంచి పరిణామమన్నారు. సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు తమ సొసైటీ ద్వారా 350 మంది మహిళలకు రూ.5వేలు చొప్పున రుణాలు అందిస్తున్నామన్నారు. సొసైటీ అభివృద్ధికి, రైతులు, ప్రజలకు ప్రయోజనకరమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. తీసుకున్న రుణాలకు సకాలంలో వాయిదాలు చెల్లించి మళ్లీ పండుగ నాటికి రుణాలను తీసుకోవాలని మహిళలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, సొసైటీ సభ్యులు గోగులమండ విజయాదేవి, సీఈఓ పెచ్చెట్టి రామకృష్ణ, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి సీఎం జగన్ కృషి



భీమవరం 33వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

భీమవరం(ప్రకాశం చౌక్): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుడూరి ఉమాబాల, పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య, బీసీ సంక్షేమం సంఘం జిల్లా అధ్యక్షుడు, కోడే యుంగధర్, పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గంటా సుందర్‌కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక 33వ వార్డులో ‘వై ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమం వార్డు ఇన్‌చార్జ్‌లు ముత్యాల బుజ్జి, తాళ్లపూడి పరమేశ్వరరావు ఆధ్వర్యాన జరిగింది. ముందుగా వార్డులో పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి పథకాల బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేద, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి సీఎం జగన్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎఎస్ రాజు, చినిమిల్లి వెంకట్రాయుడు, రేవూరి గోగురాజు, చెన్ను చంటి, మానేపల్లి నాగన్నబాబు, ముల్లు నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఉత్సాహంగా ‘ఆడుదాం ఆంధ్ర’ పోటీలు

మొగల్తూరు: యువతను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన ‘ఆడుదాం ఆంధ్ర’ క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శుక్రవారం మండలంలోని మొగల్తూరు, శేరేపాలెం, కొత్తపాలెం, కేపీ పాలెం, పేరుపాలెం గ్రామాల మధ్య క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. మొగల్తూరు హైస్కూల్ ఆవరణలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో కేపీ పాలెం, శేరేపాలెం గ్రామాల్లోని క్రీడాకారులు తలపడినట్లు పీడీ సుజాత తెలిపారు.